ఘనంగా వనమా జన్మదిన వేడుకలు

పాల్వంచ : వనమాకు కేక్ తినిపిస్తున్న నాయకులు

పాల్వంచ/కొత్తగూడెం అర్బన్, లక్ష్మీదేవిపల్లి/ చుంచుపల్లి నవంబర్ 1: మాజీ మంత్రి వ నమా వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలను శుక్రవారం అభిమానులు నిర్వహించారు. పాత పాల్వంచ లోని ఆయన స్వగృహం లో వందలాది మంది అభిమానులు, కార్యకర్తలు ఉదయం నుంచే వనమా స్వగృహానికి చేరుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్, కౌన్సిలర్లు వేణుగోపాల్, ప్రసాద్, రుక్మాంధర్, నాయకులు కిలారు నాగేశ్వరరావు, దిండిగల రాజేందర్, బత్తుల వీరయ్య, బీ శ్రీను, అహ్మద్, శ్రీధర్, అశోక్, సరస్వతి, కనగాల బాలకృష్ణ, మల్లెల రవిచంద్ర, మంతపురి రాజుగౌడ్, బట్టు మంజుల, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, అన్వర్‌పాషా, బాబూక్యాంప్ మాజీ ఎంపీటీసీ, టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం, మాజీ ఎంపీపీ బదావత్ శాంతి, సీతారాములు, హమీద్, రాజేశ్ పాల్గొన్నారు.

అక్టోబర్‌లో 139 శాతం బొగ్గు ఉత్పత్తి

ఇల్లెందు రూరల్, నవంబర్ 1: ఈ సంవత్సరం అక్టోబర్ నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 3.12లక్షల టన్నులకుగాను 4.34లక్షల టన్నులు (139 శాతం) సాధించినట్లు సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ వెల్లడించారు. ఆయన శుక్రవారం జీఎం కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడారు. 2.12 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.44 లక్షల టన్నుల బొగ్గును రోడ్డు మార్గం ద్వారా, 1.72 లక్షల టన్నుల బొగ్గును ఆర్‌సీహెచ్‌పీ ద్వారా రవాణా చేసినట్లు వివరించారు. వార్షిక లక్ష్యం 20.09 లక్షల టన్నులకుగాను 24.27 లక్షల టన్నుల (121 శాతం) ఉత్పత్తితో అన్ని ఏరియాల కంటే ప్రథమ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు కృషి చేసిన సూపర్‌వైజర్లు, అధికారులు, ఉద్యోగులను అభినందించారు. ఎస్‌వోటు జీఎం బొల్లం వెంకటేశ్వర్లు , ఏజీఎం గిరిధర్‌రావు, డీజీఎం (పర్సనల్) జీవీ మోహన్‌రావు పాల్గొన్నారు.

నంబర్‌ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

మణుగూరు టౌన్, నవంబర్ 1: ద్విచక్రవాహనదారులు వాహనాలకు నంబర్ ప్లేట్లు, పత్రాలు ఉండాలని, నంబర్‌ప్లేట్లు లేకుండా నడిపితే చర్యలు తీసుకుంటామని మణుగూరు సీఐ సతీశ్‌కుమార్ హెచ్చరించారు. మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. 56 బైక్‌లు, రెండు ఆటోలు, ఒక ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సైలు మేడా ప్రసాద్, రంజిత్, తిరుపతి, రవుఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

వలస ఆదివాసీలకు దోమ తెరలు పంపిణీ

పినపాక, నవంబర్ 1: మండలంలోని రేగళ్ల గ్రామపంచాయతీ మాదన్నగూడెం వలస ఆదివాసీలకు 'ప్రాణికోహీలింగ్ ఫౌండేషన్ సంస్థ' పంపిణీ చేసిన దోమతెరలను ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో కరకగూడెం ఎస్సై రాజేందర్, ఫౌండేషన్ సభ్యుడు సోందుపాషా పాల్గొన్నారు.

క్రీడాకారుడిని అభినందించిన పాకాల దంపతులు

భద్రాచలం, నవంబర్ 1: భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మోడెం వంశీని కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, అన్నపూర్ణ దంపతులు శుక్రవారం వారి నివాసంలో అభినందించి రూ.5వేలు అందజేశారు. ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వంశీ పవర్ లిఫ్టింగ్‌లో ఇంటర్నేషనల్ స్థాయిలో బంగారు పతకాలు తీసుకువచ్చి దేశానికి మంచి పేరుతెచ్చాడని కొనియాడారు. కోచ్ జీవీ.రామిరెడ్డి(జిమ్‌రెడ్డి)ను అభినందించారు. జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవీ రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి, వెంకటకృష్ణాజి పాల్గొన్నారు.

బీసీ కమిషన్ పర్యటన

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 1: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ నెల 5వ తేదీన బీసీ కమిషన్ పర్యటన ఉన్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఇందిర తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో బీసీ కుల సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కుల సంఘాల అధ్యక్ష ,కార్యదర్శులు తమ సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి, ఆరు సెట్ల అఫిడవిట్ అందజేయాలని తెలిపారు. సమావేశంలో సమ్మయ్య, సత్యనారాయణ, చిప్పా శ్రీనివాస్, ముదిగొండ రాంబాబు, సత్యనారాయణ, రాజుగౌడ్ పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సన్మానం

ఆళ్లపల్లి, నవంబర్ 1: నూతనంగా ఉపాధ్యాయులుగా ఎంపికైన మండలంలోని బోడాయికుంట గ్రామానికి చెందిన సూతారి విజయ్, పాతురు గ్రామానికి చెందిన కొమరం ధనలక్ష్మిని ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో మర్కోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ నాయకులు రమేశ్, రాయనర్సయ్య, నర్సింహారావు, వెంకటనారాయణ, ప్రభాకర్, సత్యనారాయణ, కృష్ణ, అగ్ని, వెంకట్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

అశ్వారావుపేట, నవంబర్ 1: ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం స్థానిక రింగ్ రోడ్డు సెంటర్‌లోని సీపీఐ కార్యాలయ వద్ద నాయకులు నిర్వహించారు. జెండాను డివిజన్ కార్యదర్శి సయ్యద్ సలీం ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. నాయకులు గన్నిన రామకృష్ణ, పఠాన్ జలాల్, దోమల అనిల్, సత్యవతి, శ్రావణి, వగ్గెల అర్జున్ పాల్గొన్నారు.

దమ్మపేట, నవంబర్ 1: ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు గురువారం దమ్మపేటలో నిర్వహించారు. జెండాను సీపీఐ మండల కార్యర్శి ధర్మా ఆవిష్కరించారు. నాయకులు బెజవాడ రాము, బత్తుల సాయి, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

గిరిజన సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 1: ఈ నెల 5వ తేదీన ఖమ్మంలో జరిగే గిరిజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని గిరిజన నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు కున్సోత్ షన్ముఖ్ ఈ మేరకు వివరాలు వెల్లడించారు. గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకుడు గుగులోత్ ధర్మ వర్ధంతి సందర్భంగా జరిగే సమ్మేళనానికి జన సమీకరణ, రాష్ట్ర తరగతులకు కార్యకర్తలను తరలించడం కోసం కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా అమర్‌సింగ్, కన్వీనింగ్ కమిటీ మెంబర్లుగా మధు, షన్ముఖ్, లాలు, కుమార్, సంతోషి, దేవేంద్ర, భూక్యా శంకర్, శ్రీనును ఎన్నుకున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

దుమ్ముగూడెం: పటాకులు కాల్చుతున్న మహిళ, చిన్నారులు

అశ్వారావుపేట రూరల్‌లో..

జూలూరుపాడులో...

కొత్తగూడెం టౌన్: దీపాలు వెలిగిస్తున్న యువతి

పాల్వంచలో..

అశ్వారావుపేట టౌన్‌లో..

దివ్య దీపాల శోభావళి

ఉమ్మడి జిల్లాలో వైభవంగా దివాలీ వేడుకలు జిల్లా ప్రజలందరూ సమైక్యతను చాటుతూ దివ్య దీపాల దీపావళిని గురువారం సంబురంగా జరుపుకున్నారు. నరకాసురుడు అనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలందరూ దీపావళి పండుగను ఆనందంగా జరుపుకుంటారన్నది పురాణోక్తి. చీకట్లను పారదోలుతూ వెలుగులు విరజిమ్మే ఈ పండుగను విజయానికి ప్రతీకగా భావిస్తూ జరుపుకుంటారు. ఇందులో భాగంగా జిల్లాలోని నివాస సముదాయాలన్నీ దీప మాలికల శోభతో వెలుగొందాయి. ఊరూవాడలన్నీ పటాకుల చప్పుళ్లతో మార్మోగాయి. ఇక మహిళలందరూ తమ తమ ఇళ్లలో లక్ష్మీపూజలు చేశారు. యువకులు,చిన్నారులు రాత్రివేళ పెద్ద ఎత్తున పటాకులు పేల్చి సందడి చేశారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

పాల్వంచలో..

పినపాక: పటాకులు కాల్చుతున్న చిన్నారులు,

అశ్వారావుపేటలో..

చుంచుపల్లి: సమాధుల వద్ద కుటుంబసభ్యులు

చండ్రుగొండలో..

ఇల్లెందు: దీపావళి సంబురాల్లో ఎమ్మెల్యే కోరం

విధుల్లో చేరిన కమిషనర్

పాల్వంచ, నవంబర్ 1: పాల్వంచ మున్సిపల్ కమిషనర్‌గా సుజాత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. పాల్వంచ కమిషనర్ హైదరాబాద్ సీడీఎంఎకు రిపోర్టు చేయనుండడంతో కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సుజాతను పాల్వంచ కు బదిలీ చేశారు. ఇక్కడి కమిషనర్ డాకు నాయక్ నుంచి సుజాత బాధ్యతలు స్వీకరించారు.

ఏఎస్సైకి సన్మానం

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 1: స్థానిక ఏఎస్సై అంజయ్య ఉద్యోగ విరమణ చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఆయనకు వీడ్కోలు, సన్మాన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథి, కొత్తగూడెం డీఎస్పీ రహమాన్ మాట్లాడుతూ... ఏఎస్సై అంజయ్య సేవలు అభినందనీయమన్నారు. అంజయ్యకు సన్మానించారు. సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు చంద్రశేఖర్, స్వప్న, సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

ఇల్లెందు రూరల్, నవంబర్ 1: ఇల్లెందు మండలంలోని తిలక్ నగర్‌లో 3న జరిగే తుడుందెబ్బ మండల మహాసభ కరపత్రాన్ని రాష్ట్ర కార్యదర్శి వట్టం కన్నయ్య శుక్రవారం ఆవిష్కరించారు. నాయకులు పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 1: విద్యాహక్కు చట్టం 2009ను పకడ్బందీగా అమలు చేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రా కామేష్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాహక్కు చట్టంను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6వ తేదీన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు గందం మల్లికార్జున్, వీరూనాయక్, సాయి, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్లగూడెంలో వాలీబాల్ టోర్నమెంట్

దుమ్ముగూడెం, నవంబర్ 1: మండలంలోని ఆర్లగూడెం గ్రామంలో కొమ్రం భీం యూత్ ఆధ్వర్యంలో సీపీఐ మాజీ సర్పంచ్ కొర్సా రమేశ్ జ్ఞాపకార్థం మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను గురువారం సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు రావులపల్లి రవికుమార్ ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. నిర్వాహకులు, సొసైటీ చైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి, సీపీఐ నాయకులు బొల్లోజు వేణు, రామచందర్‌రావు, రమేశ్, కొర్సా కోటేశ్, పాయం గోపాల్, పాల్గొన్నారు.

పాట్టి శ్రీరాములుకు నివాళి

అశ్వారావుపేట, నవంబర్ 1: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘ నాయకులు నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్‌లోని విగ్రహానికి పూలమాలలు వేశారు. శీమకుర్తి సుబ్బారావు, కొనిజర్ల ఉమామహేశ్వరరావు, హరీశ్ గుప్తా, సోలేపల్లి శ్రీనివాస్, దూపగుంట్ల నరేష్, ఉప్పల పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేకు అందరూ సహకరించాలి

కలెక్టర్ జితేశ్ వి పాటిల్

పాల్వంచ రూరల్, నవంబర్ 1: కుటుంబ సర్వేలో ప్రజలందరూ పాల్గొనాలని కలెక్టర్ జితేష్. వి పాటిల్ అన్నారు. మండలంలోని పునుకులలో జరుగుతున్న ఇంటింటి సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. సర్వే చేసే ఎన్యూమరేటర్లు వారికి కేటాయించిన బ్లాక్ ప్రకారం ప్రతి ఇంటిని, ప్రతి కుటుంబాన్ని గుర్తించాలని, ఈ నెల 3 వ తేదీ వరకు సర్వే పూర్తి చేసి ఆ ఇంటికి స్టిక్కర్ అంటించాలన్నారు. సర్వే తీరును అధికారులు ప్రతి రోజూ పరిశీలించాలని, పొరపాట్లు దొర్లకుండా జాగ్రత వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో నారాయణ పంచాయతీ కార్యదర్శి బాబూరావు పాల్గొన్నారు.

ఇంటింటి సమగ్ర సర్వే ప్రారంభం

దుమ్ముగూడెం, నవంబర్ 1: ఇంటింటి సమగ్ర సర్వేను తహసీల్దార్ అశోక్‌కుమార్ శుక్రవారం మండలంలోని గంగోలులో ప్రారంభించారు. సర్వేలో భాగంగా ఇంటింటికెళ్లి ఇళ్లకు స్టిక్కర్లు అంటించి సర్వేను నిర్వహించారు. సర్వేలో ఆర్ఐలు వెంకటేశ్వరరావు, నర్సింహారావు, రెవెన్యూ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేను సమగ్రంగా పూర్తి చేయాలి

మణుగూరు టౌన్, నవంబర్ 1: ఇంటింటి సమగ్ర సర్వేను ఎన్యుమరేటర్లు పూర్తి చేయాలని తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో పల్నాటి వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలో 70 ఇళ్లు, గ్రామీణ ప్రాంతంలో 106 ఇళ్లకు ఆదివారం వరకు కుటుంబాల జాబితా తయారుచేసి, ఇండ్లకు స్టిక్కర్లు వేస్తారన్నారు. 6వ తేదీ నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతుందని అన్నారు.

పాల్వంచ రూరల్: నమోదు వివరాలు పరిశీలిస్తున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

కుటుంబ సమగ్ర సర్వే పరిశీలన

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 1: పట్టణంలో శుక్రవారం సమగ్ర కుటుంబ సర్వేను జడ్పీ సీఈవో కె.చంద్రశేఖర్ పరిశీలించారు. సర్వే సిబ్బందితో ఆయన మాట్లాడుతూ.. ముందుగా ఇచ్చిన బ్లాక్‌ల వారీగా ఎన్ని గృహాలు ఉన్నాయన్నది గుర్తించాలన్నారు. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో ప్రసాదరావు, పంచాయతీ ఈవో కె.శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

బూర్గంపహాడ్, నవంబర్ 1: మండలంలోని మోతే పట్టీనగర్‌లో రూ.1.20కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, పంచాయతీరాజ్ డీఈ పొదెం వెంకటేశ్వర్లు, ఏఈ చారి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు దుగ్గింపూడి కృష్ణారెడ్డి, చక్రవర్తి, ఇంగువ రమేశ్, మహ్మద్‌ఖాన్, బాదం రమేశ్‌రెడ్డి, బెల్లంకొండ వాసు, గోనె రేణుక తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: నెల్లిపాక బంజర్‌లో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయం

సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

అశ్వాపురం, నవంబర్ 1: మండలంలోని నెల్లిపాక బంజర్, చింతిర్యాల పంచాయతీల్లో రూ.30లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి భిక్షమయ్య పాల్గొన్నారు.

అమరులకు నివాళి

ఇల్లెందు, నవంబర్ 1: విప్లవోద్యమ అమరుల ఆశయాలను సాధిద్దామని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐ-ఎంఎల్ (మాస్‌లైన్) నాయకురాలు చంద్రఅరుణ అన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను వారు శుక్రవారం పార్టీ స్థానిక కార్యాలయంలో ప్రారంభించారు. నాయకులు షేక్ యాకుబ్ షావలి, పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, శేషయ్య, పాల్గొన్నారు.

ఇల్లెందులో..

ఇల్లెందు, నవంబర్ 1: స్థానిక కొత్త బస్టాండ్ సెంటర్‌లో పగడాల వెంకన్న, సీఎస్‌పీ బస్తీలో దండు మైసయ్య స్మారక స్థూపాల వద్ద జెండాలను సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు ఆవునూరి మధు శుక్రవారం ఆవిష్కరించి నివాళులర్పించారు. నాయకులు కొక్కు సారంగపాణి, ఎండి.రాసుద్దీన్, నరాటి వెంకన్న, రమేష్, సుధాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటలో..

అశ్వారావుపేట, నవంబర్ 1: మండలంలోని నందిపాడు గ్రామంలో శుక్రవారం అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. సీపీఐ-ఎంఎల్ (మాస్ లైన్) పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, నాయకులు వాసం బుచ్చిరాజు, ధర్ముల శ్రీరాములు, కారం రాజులు, పండా ముత్యాలు, కుంజా అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లిలో..

టేకులపల్లి, నవంబర్ 1: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో కాచినపల్లి అమరవీరుల సంస్మరణ సభను సీపీఐ-ఎంఎల్ (న్యూడెమోక్రసీ) నాయకులు శుక్రవారం నిర్వహించారు. కల్తి వెంకటేశ్వర్లు, భూక్యా హర్జ్య, ఎట్టి నర్సింహారావు, గుగులోత్ రాంచందర్, బానోత్ వెంకట్రామ్ పాల్గొన్నారు.

ఎస్ఎల్ ఎస్ పవర్‌ప్లాంట్ కార్మికులకు వేతనాలు పెంచాలి

దుమ్ముగూడెం, నవంబర్ 1: దుమ్ముగూడెంలో ఉన్న ఎస్ఎల్ఎస్ మినీ హైడల్ పవర్ ప్రాజెక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో పవర్‌ప్లాంట్ కార్మికులు ప్రాజెక్టు మేనేజర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మాచారి, రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొలగాని రమేశ్ మాట్లాడుతూ వేతన ఒప్పంద గడువు ముగిసి 18 నెలలు కావస్తున్నా వేతనాలు పెంచకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈనెల 13న ప్రాజెక్టు గేటు ఎదుట ఒకరోజు నిరాహారదీక్షకు యూనియన్ నిర్ణయించిందని, యాజమాన్యం స్పందించకపోతే 15వ తేదీ తర్వాత సమ్మెలోకి వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. యలమంచి వంశీకృష్ణ, యలమంచి శ్రీనివాస్, సతీశ్, ప్రకాశ్, కార్యదర్శి నాగేశ్వరరావు, నగేశ్, నరేంద్ర పాల్గొన్నారు.

నేటి నుంచి కార్తీక మాసోత్సవం ప్రారంభం

కొత్తగూడెం టౌన్, నవంబర్ 1: కొత్తగూడెంలోని ఎంజీరోడ్‌లో ఉన్న విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా నవంబర్ 2వ తేదీ నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రజినీకుమారి తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ వరకు ఈ ప్రత్యేక పూజలు జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ

భద్రాచలం, నవంబర్ 1: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచనాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు, స్వామి ప్రసాదాలు అందజేశారు.

పర్ణశాల ఆలయంలో పూజలు

పర్ణశాల, నవంబర్ 1: పర్ణశాల ఆలయంలో నరకచతుర్దశి, దీపావళి పండుగను పురస్కరించుకొని స్వామివారి సన్నిధిలో తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతం, తదుపరి తిరువారాధన, ధ్రువ మూర్తుల సన్నిధానంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, దీపోత్సవం, లక్ష్మీపూజ నిర్వహించి స్వామికి హారతులు సమర్పించారు. అనంతరం బాలభాగం నివేదన, ధ్రువ మూర్తులకు, ఉత్సవమూర్తులకు, లక్ష్మీ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేశారు. ఆలయ ఇన్‌చార్జి అనీల్‌కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్‌కుమార్ చార్యులు, అర్చకులు నలదీగల నర్సింహాచార్యులు, పరిచారక వెంకటాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

అయ్యప్ప దీక్షాపరులకు అన్నదానం

బూర్గంపహాడ్, నవంబర్ 1: మండలంలోని మోరంపల్లిబంజర్ గ్రామంలో అయ్యప్ప దీక్షాపరులకు జక్కిరెడ్డి మల్లారెడ్డి(దీక్షాపరుడు) గురువారం అన్నదానం నిర్వహించారు. తొలుత అయ్యప్పస్వామి చిత్రపటానికి పూజలు చేసి భజనలు నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు హాజరయ్యారు.

ఆంజనేయస్వామి ఆలయంలో..

బూర్గంపహాడ్, నవంబర్ 1: మండలంలోని సారపాకలో గల సాకేతపురి ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం అమావాస్య సందర్భంగా సాకేతపురి ఆంజనేయస్వామి సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేకం

పాల్వంచ రూరల్, నవంబర్ 1: మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో శుక్రవారం కనకదుర్గ అమ్మవారికి అర్చకులు పంచామృతాభిషేకం జరిపారు. ఉదయం ఆలయం ఎదురుగా ఉన్న అమ్మవారి జన్మస్థలం వద్ద అర్చకులు ప్రత్యేక పూజలు జరిపి, అమ్మవారికి ఇష్టమైన పసుపు, కుంకుమ, గాజులు, ఒడి బియ్యం సమర్పించారు. అనంతరం ఆలయంలోని మూల విరాట్‌కు పంచామృతాభిషేకం, పంచహారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు.

అన్నదానానికి విరాళం

భద్రాచలం, నవంబర్ 1: పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లోగల శ్రీసాయిబాబా మందిరంలో అన్నదానం నిమిత్తం వేగేశ్న రవీంద్రనాథ్, రాధారుక్మిణిలు ఆలయ అధ్యక్షుడు కురిచేటి సత్యనారాయణమూర్తి, కోశాధికారి కుంచాల రమేశ్, సత్యనారాయణమూర్తిలకు రూ.21వేలు గురువారం అందజేశారు. తొలుత బాబాకు అభిషేకం, హారతి నిర్వహించారు. అనంతరం దాతలను సత్కరించారు.

9 వరకు అమరవీరుల స్మారక సభలు

ఆళ్లపల్లి, నవంబర్ 1: ఈనెల 9వ తేదీ వరకు జరిగే అమరవీరుల స్మారక సభలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని మర్కోడు, ఆళ్లపల్లి, అనంతోగు గ్రామాల్లో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మర్కోడు గ్రామంలోని పాయం లక్ష్మయ్య స్థూపం వద్ద ఎర్రజెండా ఎగురవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ కార్యదర్శి పూనెం రంగయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కొమరం సత్యనారాయణ, నాయకులు రాంసింగ్, రామ్మూర్తి, పాపారావు, సుగుణ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత